RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



2 లో

నేటిరాత్రికి తిరిగి కెసిఆర్ బస్సు యాత్ర



2 లో

400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :220 | శుక్రవారం 03 మే 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



## కాంగ్రెస్‌ను నమ్మి గ్రామీణులు

# మోసపోయారు

విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన మోదీ, అమిత్‌షాలపై చర్యలేవీ?

రేవంత్‌రెడ్డి బూతులు ప్రవచనాల్లా ఉన్నాయా?

స్వయంప్రతిపత్తిని అపహాస్యం చేసేలా ఈసీ తీరు: కేటీఆర్

భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని తాము స్పష్టమైన ఆరోపణ చేస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

## నేను చెప్పింది తప్పైతే.. జైలుకు వెళ్లడానికి సిద్ధం

“‘ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నీళ్లు, కరెంటు సమస్యలపై విద్యార్థుల ఆందోళన అంశం కేసీఆర్ దృష్టికి రావడంతో.. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. దీనిపై సీఎం రేవంత్ స్పందించి.. 2023 మే నెలలోనూ ఇలాగే చేశారంటూ మరో పోస్ట్ చేశారు. నిజానికి గతేడాది మే నెలలో ఇచ్చిన నోటీసులో నీళ్లు, కరెంటు అంశాలు లేవు. రేవంతే ఆ అంశాలను చేర్చి.. తప్పుడు డాక్యుమెంట్‌ను పోస్ట్ చేశారు. దీనిపై ఉస్మానియా విద్యార్థులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించింది సీఎం అయితే.. దాన్ని ప్రశ్నించిన మా నాయకుడు క్రిశాంక్‌ను అరెస్టు చేశారు. నేను చెప్పింది తప్పయితే.. చంచల్‌గూడ జైలుకి వెళ్లటానికి సిద్ధం. లేదంటే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్తారా? వెంటనే ఈసీ స్పందించి, తప్పుడు డాక్యుమెంట్ సృష్టించిన రేవంత్‌రెడ్డిని జైల్లో పెట్టాలి’ అని కేటీఆర్ డిమాండ్ చేశారు.”



2 లో

# దిల్లీ సుల్తాన్లకు భయపడం

“‘రిజర్వేషన్ల అమలు అంశంపై నేను మాట్లాడుతుంటే భాజపాకు గిట్టడం లేదు. అందుకే దిల్లీ పోలీసులతో అమిత్‌షా కేసు పెట్టించారు. భారాస పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో కేసులు పెట్టారు.”

- ♦అప్పట్లో కేసీఆర్ నన్ను జైలుకు పంపితేనే భయపడలేదు
- ♦రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర
- ♦కులగణనను అడ్డుకునేందుకు మోదీ, అమిత్‌షాల పన్నాగం
- ♦సిద్దిపేటకు మళ్లీ వచ్చి కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తా
- ♦ఆసిఫాబాద్ సభ, సిద్దిపేట, కుత్బుల్లాపూర్ రోడ్‌షోలలో సీఎం రేవంత్



**కుత్బుల్లాపూర్,మనసాక్షి:** ‘రిజర్వేషన్ల అమలు అంశంపై నేను మాట్లాడుతుంటే భాజపాకు గిట్టడం లేదు. అందుకే దిల్లీ పోలీసులతో అమిత్‌షా కేసు పెట్టించారు. భారాస పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో కేసులు పెట్టారు. నన్ను చర్లపల్లి జైలుకు పంపించారు. అయినా భయపడలేదు. ఇప్పుడు దిల్లీ సుల్తాన్లకు భయపడే ప్రసక్తేలేదు. రక్తాన్ని ధారబోస్తూ కాంగ్రెస్ జెండా ఎత్తిన కార్యకర్తల అండదండలు, రాంజీగోండ్, కుమురంభీం పోరాట వారసత్వం కలిగిన ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆశీస్సులుంటే దిల్లీ సుల్తాన్లకు నేను భయపడాలా’ అని పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన.. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున కుమురంభీం జిల్లా ఆసిఫాబాద్‌లో జరిగిన జనజాతర సభలో మాట్లాడారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో రాత్రి రోడ్‌షో నిర్వహించారు. మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని షాపూర్‌నగర్ చౌరస్తాలో రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లోనూ ప్రసంగించారు. రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు భాజపా, ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల ఆధిక్యం సాధించాలని, పార్లమెంట్‌లో మెజార్టీ లేకపోతే అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చి రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలను భాజపా కూలగొట్టిందని ఆరోపించారు. “బ్రిటిషోళ్ల పాలనలో 1881 నుంచి జనాభా లెక్కల తీయటం ప్రారంభమైంది. అప్పటి నుంచి పదేళ్లకోసారి జనగణన జరిపే సంప్రదాయం కొనసాగింది. భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2021 లెక్కలు తీయటం ఆగిపోయింది. కులగణన జరిగి ఉంటే 27శాతం ఉన్న బీసీల

మిగతా 2లో



# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం

కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్

బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు

2 లో

## తెలంగాణలో భానుడి భగభగలు



ఛత్తీస్‌ఘడ్ నుంచి ద్రోణి విస్తరణ

2 లో

6న అక్కడక్కడా తేలికపాటి వర్షాలు



2 లో

## మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి

ఉపాధి,నిత్యకూలీలకు తప్పని యాతన

జాగ్రత్తలు తీసుకోకుంటే ముప్పు తప్పదు

# ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

**హైదరాబాద్,మనసాక్షి:**ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్ధిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు.

బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్ మనీ లాజిస్టిక్ వాహనంలో నిబంధనలు అతిక్రమించి ఎటువంటి క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ.1,24,626 నగదును పోలీసులు పట్టుకున్నారు.







2 లో

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

బెయిల్ తీర్పు మే 6కు వాయిదా

## మొదటి పేజి తరువాయి

### దిల్లీ సుల్తాన్లకు భయపడం

హైదరాబాద్: భాజపా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని తాము స్పష్టమైన ఆరోపణ చేస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా దారుణంగా వ్యాఖ్యలు చేసి విద్వేషాలు సృష్టిస్తుంటే.. వారిపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. గురువారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో, మూసాపేట, శ్రీరామ్‌నగర్ రోడ్‌షోలలో మాట్లాడారు. భాజపా సామాజిక మాధ్యమ వేదికగా ముస్లింలపై నేరుగా విషం చిమ్ముతూ పోస్టులు పెడుతున్నా, ముస్లింలే ఎక్కువ మంది పిల్లలను కంటారని మోదీ ఇష్టారీతిగా వ్యాఖ్యలు చేసినా ఈసీ పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా దేవుడి ఫొటో పెట్టుకొని ప్రచారం చేసినా.. భాజపా అధికారిక 'ఎక్స్' ఖాతాలో రాముడి ఫొటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నా.. ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ నిలదీశారు. వీరి వ్యాఖ్యలపై దాదాపు 20 వేల ఫిర్యాదులు వచ్చినా.. కనీసం మోదీకి నోటీసులు ఇవ్వడానికి కూడా ఎన్నికల కమిషన్ భయపడుతోందని, భాజపా జాతీయ అధ్యక్షుడు నడ్డాకు నోటీసులు ఇచ్చి సరిపెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కానీ, కేసీఆర్ ప్రచారంపై 48 గంటలపాటు నిషేధం విధించేందుకు మాత్రం.. ఈసీ ఆగమేఘాల మీద స్పందించి నోటీసులు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో నీళ్లు, కరెంటు బంద్ అంశంలో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించిందే సీఎం రేవంత్ అని ఆరోపించారు. తప్పు చేసిన ముఖ్యమంత్రిని వదిలేసి.. ఆ తప్పును ప్రశ్నించిన క్రిశాంక్‌ను జైలుకు పంపించడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

**ఓటు ద్వారానే ప్రజలు సమాధానం చెప్పాలి**

'ఇటీవల సిరిసిల్లలో జరిగిన మీడియా సమావేశంలో కేసీఆర్‌ను కలిసిన నేతన్నలు.. తమకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడం లేదని ఆవేదనతో చెబితే దానిపై ఆయన స్పందించారు. నేతన్నలు నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోవాలని ఒక దుర్మార్గుడు అంటే.. దాన్ని ఖండిస్తూ కేసీఆర్ కొంచెం కఠిన పదం వాడారు. దానిపై కాంగ్రెస్ ఫిర్యాదు చేయగానే.. ఎన్నికల కమిషన్ వేగంగా స్పందించి కేసీఆర్‌పై చర్యలు తీసుకుంది. మరి రేవంత్‌రెడ్డి అనేక వేదికలపై దుర్భాషలాడారు. అధ్వానమైన భాష వాడారు. ఆయన మాటలు నీతి సూక్తులు, ప్రవచనాలు, సుభాషితాలా? రేవంత్‌రెడ్డి మీద 8 సహా కాంగ్రెస్ నాయకులపై మొత్తం 27 ఫిర్యాదులు చేశాం. ఒక్క మంత్రి కొండా సురేఖను మందలించారంతే. మిగతా ఎవ్వరిపైనా చర్య తీసుకోలేదు ఎందుకు? రాజ్యాంగం ఇచ్చిన స్వయంప్రతిపత్తిని అపహాస్యం చేసేలా ఈసీ వ్యవహరిస్తోంది. కేసీఆర్ రోడ్‌షోల్లో 'ఛోటే భాయ్.. బడే భాయ్'ల మోసాలను పూసగుచ్చినట్లు వివరిస్తున్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. దీన్నిచూసి కాంగ్రెస్, భాజపాలకు దడ పుట్టింది. ఆ పార్టీలు చేస్తున్న కుట్రలకు ప్రజలు ఓటు ద్వారానే సమాధానం చెప్పాలి' అని కేటీఆర్ అన్నారు.

### నేటిరాత్రికి తిరిగి కెసిఆర్ బస్సు యాత్ర

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు.

నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది.

10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది.

### 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

శివమొగ్గ: మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ' ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.

# దిల్లీ సుల్తాన్లకు భయపడం



రిజర్వేషన్ ఇప్పటికే 50శాతం దాటి ఉండేది. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం లబ్ధి చేకూరేది. భాజపాకు ఓటేస్తే రిజర్వేషన్లకు తూట్లు పొడవడం ఖాయం. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్న భాజపాను రద్దు చేయాలా.. లేదా అన్నది ఓటర్ల చేతిలోనే ఉంది. ప్రజలు ఆలోచించి రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌ను ఆదరించండి" అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పదేళ్ల మోదీ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం పేదల బతుకుల గురించి ఆలోచించలేదని అన్నారు.

**ఆదిలాబాద్ అంటే అభిమానం**

"నాకు ఆదిలాబాద్ జిల్లా అంటే అత్యంత అభిమానం. నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యాక మొదటిసారి ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద సభ నిర్వహించాం. 1981 ఏప్రిల్ 20న జరిగిన పోలీసు కాల్పుల్లో మరణించిన ఆదివాసీ కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఆసిఫాబాద్ గుండి వంతెనను పూర్తిచేస్తాం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు న్యాయం చేస్తాం. ఆదిలాబాద్‌లో సిమెంటు పరిశ్రమను ఏర్పాటుచేస్తాం. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క నేతృత్వంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. ఆత్రం సుగుణను లక్ష ఓట్ల ఆధిక్యతతో గెలిపించాలి" అని రేవంత్ కోరారు.

**మోదీకి కేసీఆర్ స్పీచ్‌ల కాపీ ఇచ్చారు**

'పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తా అని నేనంటే చేయలేరని భారాస నేత హరీశ్‌రావు అంటున్నారు. కొమురవెల్లి మల్లన్నసాక్షిగా పంద్రాగస్టులోపు ఈ రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ అమలు చేస్తాం. తెలంగాణ రైతులను ఆదుకునే బాధ్యత నాది. సిద్ధిపేటకు ఆయన శనిలా దాపురించారు. నీ లెక్క, పత్రం తేల్చుతా. రుణమాఫీ చేసి మళ్లీ ఇక్కడే లక్ష మంది రైతులతో సమావేశం పెడతా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'మొన్న మెదక్ జిల్లాకు వచ్చిన ప్రధానికి భాజపా అభ్యర్థి రఘునందన్‌రావు.. కేసీఆర్ మాట్లాడే స్పీచుల కాగితం కాపీలను ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నో మంచి పనులు చేశాను కాబట్టి పెద్దమనిషిగా, పెద్దన్నగా 'పిలగాడు బాగా చేసిండు' అంటారేమో అనుకున్నా. అదేమీ లేకుండా వచ్చి తిట్టిపోయారు. రాష్ట్ర అవసరాలను గతంలో ఆయన ముందు పెడితే ప్రధాని మోదీ ఏం ఇచ్చారంటే గాడిద గుడ్డే. అందుకే ఆ పార్టీ వారికి ఓటు వేయకుండా కర్రుకాల్చి వాతపెట్టాలి" అని అన్నారు.

**వెంకట్రామిరెడ్డికి ఎందుకు ఓటేయాలి?**

'45 ఏళ్ల నుంచి సిద్ధిపేట నియోజకవర్గాన్ని మామ, అల్లుడు పట్టిపీడిస్తున్నారు. అరుంధతి సినిమాలో బొమ్మాళి మాదిరి సిద్ధిపేటలో యువకులు, వ్యాపారులు, ప్రజలను పట్టిపీడిస్తున్న నేత నుంచి విముక్తి కల్పించేందుకు సిద్ధిపేట గడ్డమీదికి వచ్చా. మీకు అండగా నిలబడతా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. "గౌడన్నలు, నేతన్నలు, గీతన్నలు, యాదవ సోదరులు, ముదిరాజ్ బిడ్డలకు కష్టనష్టాల్లో అండగా ఉండే నీలం మధు కావాలా? లేకపోతే భూములు గుంజుకుని మల్లన్నసాగర్‌లో ముంచి అక్రమ కేసులు పెట్టి పోలీసుల ఉక్కుపాదాలతో తొక్కించి, లాఠీ ఛార్జీలు చేయించిన అభ్యర్థి కావాలా అనేది ఆలోచించండి. సిద్ధిపేట మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా నిలబడి నామినేషన్లు వేస్తే పోలీసులతో బెదిరిస్తారు.. ఇక్కడ సర్పంచిగా నిలబడితే పోలీస్‌స్టేషన్‌లో వేసి కొడతారు. ఇక్కడ ఎమ్మెల్యేగా నిలబడాలంటే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు తోలుతారు. ఎన్నిరోజులు ఈ దౌర్జన్యం నడుస్తుందనేది ఆలోచన చేయాలి. సిద్ధిపేట గడ్డపై మూడు రంగుల జెండా ఎగురకపోతే శాశ్వతంగా సిద్ధిపేట ప్రాంత ప్రజలు బానిసలుగా బతకాల్సిన పరిస్థితి వస్తుంది. అసలు ఎవరు ఈ వెంకట్రామిరెడ్డి(భారాస అభ్యర్థి)? ఏ ఊరు ఆయనది? ఎక్కడి నుంచి వచ్చారు? ప్రజలకు ఏం చేశారని ఓటేయాలి? మామ, అల్లుడు.. వెంకట్రామిరెడ్డి నగదు చూసి టికెట్ ఇచ్చారా? ఇక్కడ భూములు గుంజుకొని, కొల్లగొట్టి ఆయన వందల ఎకరాలను ఆక్రమించుకున్నారు. ఆయన రాజ్‌పుష్ప సంస్థను నిర్వహిస్తున్నారు. నిజాం వద్ద ఖాసిం రజ్వీ ఎలాగో కేసీఆర్, హరీశ్‌రావు వద్ద వెంకట్రామిరెడ్డి అలానే పని చేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారు. అలాంటి వ్యక్తిని కరీంనగర్ నుంచి తెచ్చి ఎంపీగా నిలబెడితే ఓటేయడానికి ఇక్కడి ప్రజలు అమాయకులా? ఆ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు చేయాలని ప్రజలకు కోరుతున్నా. రఘునందన్‌రావు దిల్లీ నుంచి రూ.వందల కోట్లు తెస్తామంటే ప్రజలు అప్పట్లో ఆయనకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారు. రైతులు, నిరుద్యోగ యువతకు ఆయన గాడిదగుడ్డు ఇచ్చారు. భారాస, భాజపా రుచి, వాసన, ఆలోచనలు ఒక్కటే. పగటిపూట రెండు పార్టీలు.. రాత్రిపూట ఒక్కటే పార్టీ" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**మోదీ, అమిత్‌షాలకే ఉద్యోగాలొచ్చాయ్..!**

"చదువులు పూర్తి చేసుకున్న యువకులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవి కాగితాలపైనే ఉన్నాయి. ప్రధానమంత్రిగా పదేళ్లపాటు వ్యవహరించిన నరేంద్రమోదీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. మోదీకి, అమిత్‌షాకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పదేళ్లలో కేంద్రం రూపాయి విలువ చేసే పనులు ఇవ్వలేదని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చేందుకు నిరాకరించిందని, రంగారెడ్డి జిల్లాలో ఐటీఐఆర్ ప్రాజెక్టును ఏకంగా రద్దు చేసిందని విమర్శించారు. "పేదలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామంటూ గతంలో కేసీఆర్ ప్రకటించారు. కొన్ని ఇళ్లు నిర్మించారు. వాటిలో చాలా అవినీతి జరిగింది. పదేళ్ల అధికారంలో వందేళ్ల విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌ను ఓడించాం. భాజపాకు మద్దతిస్తే సంక్షోభ పరిస్థితులు వస్తాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే సీఎం పదవి దక్కింది. నాకు ఓటేసి గెలిపించినట్టే..

పట్నం సునీతారెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాలలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి

**ఆదిలాబాద్:** భానుడి ఉగ్రరూపంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. గత వారం రోజుల కంటే ఉమ్మడి జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా ప్రజలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో ప్రజలు బయటకు రావాల్సి వస్తోంది. నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు. ఈ క్రమంలో

ఉదయం 9గంటల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. సాయంత్రం వరకూ వడగాల్పులు వీచడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. రోజురోజుకు సూర్యుడు ప్రతాపంచూపడంతో రహదారులు సైతం నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బ సోకుతోంది. శరీర ఉష్ణోగ్రత పెరగడంతో తలనొప్పి వస్తోంది. నాడి వేగంగా కొట్టుకోవడం నాలుక ఎండి పోవడం శరీరంలో నీటి శాతం కోల్పోవడం, పాక్షిక, లేదా పూర్తిగా అపస్మారకం చేరడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వడదెబ్బ సోకినట్లుగా గుర్తించవచ్చు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో తిరగటం, పని చేయడం, ఆడటం చేయరాదు. తప్పని పరిస్థితిల్లో వెళ్లాల్సి వస్తే తలపై టోపీ, గొడుగు, తెల్లని వస్త్రం కప్పుకోవాలి. తెల్లని నూలు వస్త్రాలు మాత్రమే ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి ప్రారంభం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్‌లోనే ఈవిధంగా ఉంటే రానున్న మేలో ఏ విధంగా ఎండలు మండుతాయోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే వేసవి ప్రారంభంలోనే విపత్తుల నిర్వహణపై అధికారులతో పాలనాధికారి సమావేశం నిర్వహించి రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో

వడదెబ్బ నుంచి నివారణ చర్యలు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. రానురాను ఎండలు ముదరడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో బోరుబావుల్లో నీటి మట్టం తగ్గుముఖం పడుతోంది. పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇక పొట్ట కూటి కోసం రెక్కలు ముక్కలు చేసుకునే కూలీలు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా శ్రమించడంతో వారు ప్రాణం మీదకు తెచ్చుకోవాల్సి వస్తోంది.

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది.మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు.

# తెలంగాణలో భానుడి భగభగలు

హైదరాబాద్,: ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి వాతావరణం కొంచెం చల్లగా ఉండగా.. భారీ వర్షం పడింది. తిరుమల శ్రీవారి ఆలయం, నాలుగు మాడ వీధులు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అటు, ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నందున పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో జనం వణికిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. బుధవారం అత్యధికంగా నల్గొండ జిల్లా గూడపూర్‌లో 46.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో 47 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ విభాగం అధికారులు హెచ్చరిస్తున్నారు. గురువారం నుంచి శనివారం వరకు దీర్ఘకాల వడగాలులు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు కొనసాగుతాయని హెచ్చరించింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట,

జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడ వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ నెల 6న రాష్ట్రం నుంచి పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

### నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు.

### ఇసుక లారీ ఢీ కొని ఫోటోగ్రాఫర్ మృతి

మంగపేట మే 2, మన సాక్షి ప్రతినిధి



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ బందెల సాంబయ్య అనే వ్యక్తి (30) ఏటూరునాగారం నుంచి కమలాపురం తీరుస్తుండంగా గురువారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఇసుక లారీ టీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఏటూరునాగారం కమలాపురం మధ్యలో జిడీవాగు దగ్గర బైక్ పై వస్తున్న సాంబయ్య వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నారు. సాంబయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి భార్య అశ్విని, పాప 6, బాబు4, ఉన్నారు.

# ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి.




విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ దూదిమెట్ల బాలరాజ్.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 02, మనసాక్షి :**

నువ్వేమైనా స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలుకు పోయావా 50 లక్షల రూపాయలతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి నువ్వా కేసీఆర్ ను విమర్శించేది అని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జ్ దూదిమెట్ల బాలరాజ్ షాద్ నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు హామీలే అమలు కాలేదు ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు అప్పుడే నిలదీస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీ స్కీమ్ లతోపాటు 420 అబద్ధపు హామీలలో ఇప్పటివరకు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని అన్నారు. ఎన్నికల ముందు బహిరంగ సభలో ప్రియాంక గాంధీ నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు కానీ అసెంబ్లీ సాక్షిగా మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ అలాంటి హామీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. మరి ప్రియాంక గాంధీ ఇచ్చిన మాటకు విలువ లేదా అంటూనే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమిని ఇస్తామన్న హామీ ఎక్కడికి పోయింది 500 రూపాయల పంట బోనస్ లేదు.కౌలు రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వలేదు, 15 వేల
రూపాయల రైతు భరోసా ఊసే లేదు అధికారంలోకి రాగానే రైతులకు

రుణమాఫీ చేస్తా అన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రుణమాఫీ పై ఎలాంటి ప్రకటన చేయలేదు. ముందుగా షాద్ నగర్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్ అద్దు,మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మిపాల్గొన్నారు.

# వంశీచంద్ రెడ్డి ని గెలిపిద్దాం.



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 02, మనసాక్షి :**

ఇప్పుడు భారత దేశం లో నడుస్తున్న మతోన్మాద శక్తుల వల్ల దేశానికి ముంపు ఉందని దానికి కాపాడుకోవలసిన భాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ మేధావుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. డాక్టర్ అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్న నాయకుల ఆటలు సగనివ్వమని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం లో అధికారం లో ఉన్న ప్రభుత్వం అనుగారిన వర్గాల రక్త మాంసల్ని, మైనారిటీ ల ఆస్థింజరాలను కార్పొరేట్ శక్తులకు నైవేద్యం పెడుతూ దేశాన్ని ప్రగతి మార్గం లో నడిపిస్తుంది. ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం హిట్లర్ ను మించి పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. ప్రజల దృష్టి మరల్చి మత సంస్కృతి తీసుకొస్తున్నారు. ఉదాహరణ కు పురాణాల్లో సైన్స్ ఉంది, మసీదులో లింగం ఉంది, హిందీ భాష ను దేశం లో తప్పనిసరిగా చేయాలి, ముస్లిం లను దేశం నుండి తరిమెయ్యాలి, ఘర్ వాపసి అంటే ఇతర మతాలలో ఉన్న వాళ్ళందరూ ఒకప్పుడు హిందువులే నని వారందరు మళ్ళీ తిరిగి హిందువులుగా మారాలి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లకు ఈ దేశం లో ఎలాంటి హక్కులు లేవని, ఇలా ఇష్టం వచ్చిన విషయాలు మాట్లాడుతూ ప్రజలను అయోమయం లో పడేస్తూ అధికారం లో కొనసాగుతున్నారు. జై శ్రీ రాం అంటు ప్రజలను ఊరగొడుతూ పబ్బం గడుపుతున్నారనీ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించు కునే భాద్యత ఇప్పుడు మనందరి పైన ఉందని తెలిపారు. ఇప్పటికైనా అందరు మేల్కొని మతోన్మాద శక్తులను తరిమేస్తూ రాబోయే ఎలక్షన్స్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ని ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోనీ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ మేధావుల సమావేశం లో జనార్దన్, రాజు సీఐటీయూ, సయ్యద్ మునవ్వర్ అలీ హాఫీజ్, సయ్యద్ మొఖతార్ అలీ ఖాజీ, స్వామి దాస్ ఫాస్టర్, అంజయ్య ఫాస్టర్, ఖలీల్, అంజయ్య, బూర్గుల జంగయ్య, సిధార్థ, రవీంద్రనాథ్, అర్జునప్ప, టెలిఫోన్ వెంకటయ్య, కోన దేవయ్య, మాసూద్ ఖాన్, డానీయల్ ఫాస్టర్, ఆశీర్వాదం, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం కోసం పార్టీ మారారు

**మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**

**అడవిదేవులపల్లి మే 02 మన సాక్షి**



మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, రైతులకు క్వింటాకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పిందని,ఇప్పుడు దాని ఊసే లేదని,రైతు బంధు ఏం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నీళ్ళు లేక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది అని ధ్వజమెత్తారు,కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసమే పార్టీ మారారు అని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి అని,పార్టీ కోసం కష్టపడేవారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణా రెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్,ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్,మండల నాయకులు మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్,కో ఆప్షన్ సభ్యుడు షేక్ బాబు జాని,ఎంపిటిసి పేర్ల లింగయ్య,మాజీ ఎంపీటీసీ మెగావత్ చందు నాయక్,మాజీ సర్పంచులు కుర్ర భీమా నాయక్, కుర్ర పకీర నాయక్,తుమ్మల కొండలు,బిఆర్ఎస్ నాయకులురామ్ కోటి,సింగన్న,లాల్ సింగ్, రమేష్,వెంకట చారీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక

# బిఆర్ఎస్

**మాజీ మంత్రి హరీష్ రావు..**

**హత్నూర, మే 02,మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి ద్వారా నెలకు 2500 ఇస్తామని చెప్పి మహిళలు మోసం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు,. సంగారెడ్డి జిల్లా హత్నూరమండలం దౌల్తాబాద్ పట్టణంలో మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతు రోడ్ షో పాల్గొన్నారు,, ముందుగా దౌల్తాబాద్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి కార్నర్ సభ నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. ఒకరు మతం పేరుతో మరొకరు రిజర్వేషన్ పేరుతో ప్రజల తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు , అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల బాండ్ పేపర్లు బోన్స్ ఐ నది, వెంటనే సీఎం రేవంత్ రెడ్డి పై చెక్ బోన్స్ కేసు నమోదు చేయాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ మేడలు వచ్చేది కేవలం బి ఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇసుక మాఫియా, మట్టి మాఫియా, రేషన్ బియ్యం దందాలను కాపాడడం కోసం, కాంగ్రెస్ పార్టీలో చేరారని వారు విమర్శనం చేశారు, బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు మోసపూరిత మాటలు నమ్మొద్దని అన్నారు, రేవంత్ రెడ్డి తెలంగాణ పౌరుషానికి పౌరుషము గురించి మాట్లాడం నిజమైన పౌరుషం ఉన్న వ్యక్తి కెసిఆర్ అని అన్నారు, తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ మాత్రమే శ్రీరామరక్ష, ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి మోసం చేశారని వారు విమర్శలు చేశారు,

**మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి**

వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో బి ఆర్ ఆర్ రాష్ట్ర బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగాయపల్లి గోపి, మాజీ లేబర్ వెల్ఫేర్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎంపీపీ వావిలాల నర్సింలు, వైస్ ఎంపీపీ పండుగ రవి, ఎండి గౌస్, సజీత్ అలీ, సురేష్ గౌడ్, మాయిని శ్రీకాంత్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణానికి గోటి తలంబ్రాలు

**గజ్వేల్,మే,02,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ రామాలయంలో జరిగే సీతారాముల,పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు వాడాలని వేలాది భక్తులచే ఓలిపించి, తొలిసారిగా గోటి తలంబ్రాలను,మరియు భద్రాచల ముత్యాల తలంబ్రాలను అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు, మరియు ఏమెల్సీ యాదవరెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయ ప్రధానర్చకులు అయిన బీటుకూరి శ్రీనివాసాచార్యులు,మటం శివకుమార్,చాడ నందబాల శర్మ లకు రామాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఏమెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల సీతరాములకు గోటి తలంబ్రాలు అందజేసి అదే ఆధ్యాత్మిక ఉత్సాహంతో గజ్వేల్ సీతారాముల,పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు అందించడం రామకోటి రామరాజు కృషి,పట్టుదల, అంతకుమించి రామభక్తి ఉండడం భద్రాచలం దేవస్థానం రామదాసుగా కీర్తించడం మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు.నాటి కల్యాణ చరిత్రను నేడు సకారం చేయడం సంతోషకరం అన్నారు.మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మన పూర్వికులు భద్రాచలంలో కళ్యాణం తిలకించి ఆ కల్యాణ ముత్యాల తలంబ్రాలు తీసుకొని గజ్వేల్ కు కాలినడక వచ్చేసరికి 15 రోజులు సమయం పట్టిందని ఆ ముత్యాల తలంబ్రాలతోనే కళ్యాణం జరిపేవారన్నారు.నేడు ముత్యాల తలంబ్రాలను అందజేసి ఆ చరిత్రను రామకోటి రామరాజు చరితార్థం చేశాడన్నాడు.సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామభక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చని రామకోటి రామరాజు నిరూపించారు.ప్రతి సంవత్సరం ఇదే విధంగా భద్రాచల ముత్యాల తలాంబ్రాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరాటే శిక్షణ

**గజ్వేల్,జగదేవపూర్,మే,02,మనసాక్షి**



యువజన క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది అని గురువారం నాడు సిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ ఆంజనేయులు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రంలోని బీఎస్ ఎన్ నెల్ ప్రాంగణంలో యూత్ మరియు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరంచడం జరిగింది అని తెలిపారు. కరాటే శిక్షణ మే 2 నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలిపారు.ఈ యొక్క ఉచిత శిక్షణ శిబిరాన్ని జగదేవపూర్ మండల మరియు పరిసర ప్రాంతాల గ్రామ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ఈ శిబిరంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొనవచ్చు అని అన్నారు.శిక్షణ ప్రతి విద్యార్థికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను శిక్షణకు పంపించి ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తిలో బీజేపీ ప్రచారం



**గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఆధ్వర్యంలో బిజెపి గడపగడప ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మొర్సు కిషోర్ రెడ్డి,సీనియర్ నాయకులు బోయిని కుమార్, కుంట సత్యం,మహేందర్, గోపాల్,పాములపర్తి బూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, చిన్నబోయిన రాజు,కేటీల్ఆర్ రాజు,లెంకల సురేష్ బీసీ మోక్ష అధ్యక్షుడు శ్రీనివాస్ వివిధ గ్రామాల అధ్యక్షులు,భూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కాశీలో శ్రీ మహా రుద్ర యాగం నిర్వహించిన మర్కుక్ పురోహితులు

**గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం గ్రామ పురోహితులు బ్రహ్మ శ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ శ్రీ మహాలింగార్చన సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ మహా రుద్ర యాగం కాశీలో నిర్వహించారు.లోక కళ్యాణాన్ని కోరుకుంటూ జగత్ కళ్యాణ కారకుడైన శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుడి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ భావానంద భారతి స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహముతో శ్రీ మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని 2వ తేదీ మే గురువారము ప్రారంభించినారు.ఈ కార్యక్రమము 6వ తేదీ మే సోమవారం వరకు ఐదు రోజులు వరకు నిర్వహించబడునని గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ తెలిపినారు.ఇంతటి మహదవకాశాన్ని తమకు ప్రసాదించినందుకు ఆ కాశీ విశ్వేశ్వరుడిని లోకాన్ని చల్లగా చూడమని ప్రార్థించినారు.

## సొంతగూటికి చేరిన నేలకొండపల్లి మాజీ సర్పంచ్ నవీన్. రాజేశ్వరపురం మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ కు రాజీనామా

**నేలకొండపల్లి, మే 2 మన సాక్షి:**



స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ తిరిగి సొంతగూటికి చేరారు. గురువారం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మంత్రి కండువా కప్పి సాధారంగా అహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పలు కారణాల వలన కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరారు. కాగా బీఆర్ఎస్ లో ఇమడలేకపోయారు. తిరిగి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు... సొంత ఇంటికి వచ్చినట్లు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య. మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు. – అదే విధంగా జై గౌడ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కాసాని సతీష్ గౌడ్బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. పైనంపల్లి మాజీ ఎంపీటీసీ కుక్కల చంద్రయ్య లకు మంత్రి కండువా కప్పి అహ్వానించారు. మండలం లోని రాజేశ్వరపురం మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. తన అనుచరులతో కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం చేస్తున్నారు. ఆయన బాటలో మరికొందరు ఉన్నట్లు సమాచారం.

## బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి.

### మంత్రి సీతక్కతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యం : నాసిరెడ్డి సాంబశివరెడ్డి.

**మంగపేట మే 2, మన సాక్షి ప్రతినిధి**



ఈనెల 13, తేదీన జరగనున్న సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయుముద్దీన్ అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామంలో పంట పొలాల్లో వ్యవసాయ కూలీలతో సాంబశివరెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ. ములుగు జిల్లా అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని ఓటర్లకు వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఉచిత ఆర్థిక సహాయంతో పాటు వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర కోసం ప్రత్యేక చట్టం మరియు ప్రత్యేక పథకాలను ఇండియా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆగస్టు పదిహేనవ తేదీ నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని సాంబశివరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామిరెడ్డి, జిల్లా నాయకులు పూజారి సురేంద్రబాబు, అకినేపల్లి మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయినుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాల బాలకృష్ణ, లక్కీ వెంకన్న, కారుపోతుల నరసయ్య గౌడ్, చందర్లపాటి శ్రీను, తుమ్మూరి రామిరెడ్డి, సమ్మయ్య, కటుకూరి శేషయ్య, తొండపు సంజీవరెడ్డి, నాసిరెడ్డి లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, చెట్టుపల్లి రాజు, నరసింహారావు, రవి, చౌదరి, శ్రీధర్, ప్రేమ్, నాగుల, రాంబాబు, ఇనుముల నరసింహారావు, పురిటి నాగసడాలు, తిరుపతిరావు, ప్రసాదు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సాంప్రదాయాలను యువత కాపాడడం అభినందనీయం

### ఆల్ యూత్,స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమం




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే2,(మన సాక్షి)**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కళలను రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్,స్పోర్ట్స్ క్లబ్ యువత కాపాడటంలో ముందుండటం అభినందనీయమని జానపద గాయని గాయకులు అన్నారు.శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, ఆర్కెస్ట్రా,డ్యాన్స్ పాటల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జానపద గాయకులు మామిడి మౌనిక, ఎస్ వి మల్లిక్ తేజ, మహిపాల్ లు పాల్గొని తమ ఆట పాటలతో ఊర్రుతలుగించి రేగుంట ప్రజలను అలరించారు.ఈ సందర్భంగా మల్లిక్ తేజ, మౌనిక లు మాట్లాడుతూ కుల మతలకు అతీతంగా ఆల్ యూత్ అసోసియేషన్,స్పోర్ట్స్ క్లబ్ ఏర్పడి యువత చెడు మార్గాల వైపు మళ్లకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం , గంజాయి లాంటి మహమ్మారీ వైపు యువత వెళ్లకుండా అవగాహనా కల్పించడం , యువత అంటే కేవలం ఆటలు మాత్రమే కాకుండా దురదృష్టవసత్తు ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ క్లబ్ సభ్యుల గొప్పతనం అని తెలిపారు.అనంతరం డ్యాన్స్ లతో అలరించిన విద్యార్థిని విద్యార్థులకు ఆల్ యూత్ సభ్యులు జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమంలో రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏలేటి శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం క్యాషియార్ చెన్నూరి రమేష్ స్పోర్ట్స్ ఇంచార్జి నిమ్మల అశోక్ రెడ్డి కార్యదర్శి కుక్కుదూగు అశోక్ సంయుక్త కార్యదర్శి సిరికొండ మహిపాల్ ఆల్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 15వ సారిగా లయన్స్ క్లబ్ పిఆర్ఓగా ఎంఏ పాషా

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రతినిధి మే 02 మనసాక్షి:**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్ఓగా ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎంఏ పాషా 15వ సారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లయన్స్ క్లబ్ చేపట్టే పలు సేవ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేసినందుకుగాను ఆయనకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్ఓ గా మరోసారి ప్రకటించింది.తనపై నమ్మకం ఉంచి పిఆర్ఓగా అవకాశాన్ని కల్పించిన లయన్స్ క్లబ్ పితామహులు ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి లయన్స్ క్లబ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి,మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి.దామోదర్ రెడ్డి లకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులకు పాస్ట్ ప్రెసిడెంట్లకు లయన్స్ సభ్యులకు పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యత్మాక గ్రామాలలో ప్రత్యేక దృష్టి

### ఖమ్మం రూరల్ ఏసీపీ బీ.తిరపతిరెడ్డి




**నేలకొండపల్లి, మార్చి 2 మన సాక్షి:**

పార్లమెంట్ ఎన్నికలలో సమస్యాత్మాక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ బీ.తిరపతిరెడ్డి తెలిపారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. పలు కేసులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....ఖమ్మం డివిజన్ లో 21 సమస్మాత్మక గ్రామాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పోలీస్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం –పోలింగ్ సమయం ను అదనంగా మరో గంట సాయంత్రం ఆరు గంటలపోలింగ్ సమయం ను అదనంగా మరో గంట సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. కావునా ఓటర్లు గమనించాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా 190 లోకేషన్స్, 290 పోలింగ్ కేంద్రాలను ఉన్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా పోలీసులను కట్టుదిట్టమైన భద్రత ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం రోజున 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచించారు. కాదని ముందుకు వస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ఫోన్ ను తీసుకపోవద్దని సూచించారు. ఖమ్మం డివిజన్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూసహకరించాలని కోరారు. ఆయన వెంట నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు, ఏఎస్సై కె.కోడేత్రాచు ఉన్నారు.



## కాంగ్రెస్ కు అండగా నిలవాలి

**శంకర్‌పల్లి: మే 02: (మన సాక్షి):**

ప్రజలంతా కాంగ్రెస్ కు అండగా నిలవాలని, తమ పార్టీకి ఓటేసి ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతుగా భీమ్ భరత్ శంకర్పల్లి మండల పరిధిలోని మహాలింగపురం, లక్ష్మారెడ్డిగూడ గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ ఉదయమోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్ గుప్త, ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ శేరి అనంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నజీరుద్దీన్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వద్ద బిఆర్ఎస్ ప్రచారం

**గజ్వేల్,మర్కుక్,మే,02,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని వద్ద మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా ఉండాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన ఎంపీపీ పాండు గౌడ్,జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజు,మంద నర్సారెడ్డి, సిద్ధారెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత గుడికి చేరిన విఠల్ బృందం.

**కూకట్ పల్లి,మే2 (మన సాక్షి ):**



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.విఠల్ వారి బృందం సభ్యులు మాజీ అధ్యక్షుడు వెంకటయ్య,కోటేశ్వరరావు,సంగారెడ్డి,రామ్ రెడ్డి,మల్లికార్జున్,సత్యం,మహిళలు, యువ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ నరేందం

**కొడంగల్ మే 02 మన సాక్షి .**



కొడంగల్ నియోజకవర్గ దౌల్తాబాద్ మండలం పరిధిలో గల ర్యాల గుట తండా మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ వార్డ్ మెంబర్లు ,కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి పార్టీ మారుతున్నామని అన్నారు. గ్రామాలు తండాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి ,మండల అధ్యక్షుడు వెంకట్రావు, మాజీ సర్పంచ్ కూర వెంకట్ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగం వీరన్న, కాంగ్రెస్ యంగ్ లీడర్ నరసింహారెడ్డి , బాలు నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

### -ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**రాజేంద్రనగర్ మే 2, మనసాక్షి :**



చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఎస్ టి మోర్చా నాయకులు పేర్కొన్నారు. గురువారం ఎస్ టి మోర్చా ఆధ్వర్యంలో ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి అధిక ఓట్ల తీసుకోవచ్చే విధంగా బిజెపి చేవేళ్ళ ఎస్టి మోర్చా సంపర్క్ కో కన్వీనర్ దేశ్య నాయక్ హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి తండాకు గుడాలకు నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంస్థ కార్యక్రమాలు తీసుకెళ్లాలని వెళ్లాలని సూచించారు. బిజెపి అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి మూడు లక్షలు మొజార్టీ తో గెలవబోతున్నారని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మైలార్దేవ్ పల్లి డివిజన్ గిరిజన మోర్చా అధ్యక్షులు గోపాల్ నాయక్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి పాట్లవత్ రామారావు, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూల చంద్రశేఖర్,సీనియర్ నాయకులు రాజేందర్ నాయక్,శంషాబాద్ మండల గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, రాజు నాయక్,నరేష్ నాయక్, చైతన్య రాథోడ్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమ పథకాలు


**రాజేంద్రనగర్ మే 2, మనసాక్షి :**



చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో . గెలవబోతున్నారని మైలార్దేవ్ పల్లి డివిజన్ కోఆర్డినేటర్ ఇంద్రపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో డివిజన్ కోఆర్డినేటర్ ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులతో కలిసి ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని దిమా వ్యక్తం చేశారు. మంచి నాయకుడు రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్టేట్ మహిళా లీడర్ సదాలక్ష్మి, కాంగ్రెస్ సరికొండ వెంకటేష్, రాజు, ప్రకాష్, శ్రీనివాస్, కిరణ్, కృష్ణ, నిఖిల్, సబిత, గోపాల్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 02, మనసాక్షి :**



షాద్ నగర్ ఫరూఖ్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామ కట్ట వేంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేల మీ అండగా ఉంటుంది. మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినారు ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, రాజకుమార్, శ్రీశైలం, కాశీనాథ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..



# మార్పును ప్రజలు కోరుకుంటుండ్రు

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా...

**అందోలు, మే 02, మనసాక్షి :**



నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ ను కలిసి...జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను గెలిపించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువత విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా మంత్రి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో గత 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమావేశంలో కేరళ రాష్ట్రంలోని కేసర్ గోడ్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి రాజ్ మోహన్, జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్, నియోజకవర్గ ముఖ్య నాయకులు రాజేంద్ర పటేల్, మున్నూరు కిషన్, సంగమేశ్వర్ పటేల్, అంజయ్య, శేషారెడ్డి, దిగంబర్, రమేష్ జోషి, సుభాష్ రావు, జగన్మోహన్ రెడ్డి, నరసింహులు, శివరాజ్, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, శ్రీకాంత్, మహేష్, పి.వినయ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సంగమేశ్వర్ గౌడ్, రాజు, మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, బసవరాజ్, మల్లారెడ్డి, మహేష్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ నాయకులు అవినాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఖాజా, బన్నీ, సోషల్ మీడియా వారియర్స్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**శంకర్‌పల్లి: మే 02: (మన సాక్షి):**

శంకర్‌పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం సాయంత్రం ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 సంవత్సరాలలో మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపిస్తాయని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని పార్లమెంటుకు పంపాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించి, ఇతర పార్టీలోకి వెళ్లిన నాయకులు వెళ్లినంత మాత్రాన పార్టీకి ఒరిగేదేమీ లేదన్నారు. అసలు సిసలైన కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారన్నారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్, కౌన్సిలర్లు రాధా బాలకృష్ణ, గోపాల్, మాజీ సర్పంచులు శ్రీకాంత్, నరసింహారెడ్డి, గోపాల్, ఎంపిటిసిలు బద్దం సురేందర్ రెడ్డి, యాదగిరి, మాజీ ఉప సర్పంచులు దండు సంతోష్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, మాణిక్యం, విక్రాంత్ సింగ్, సాయికిరణ్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

# దేవాలయం భూములు కౌలు వేలం వాయిదా



**నేలకొండపల్లి, మే 2 మన సాక్షి :**

మండలం లోని బోదులబండ గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కు చెందిన భూములు సాగు కోసం నిర్వహించిన వేలం వాయిదా వేశారు. గురువారం దేవాలయం లో 21 ఎకరాల భూమి కి సంబంధించి దేవాలయం భూములను వేలం నిర్వహించేందుకు సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశం కు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత ఆధ్వర్యంలో వేలం పాట ను నిర్వహించారు. రైతులు పెద్ద మెత్తంలో వేలం లో పాల్గొన్నప్పటికీ వేలం పాట ను వాయిదా వేయాల్సి వచ్చింది. గత ఏడాది కౌలు కు తీసుకున్న రైతులు వర్షాలు లేక పంటలు వేయలేదని... తాము కౌలు చెల్లించాలంటే ఇబ్బంది గా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కు మాఫీ ఇచ్చేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ విషయం పై తామేమీ చేయలేమని అధికారులు తెల్చి చెప్పారు. ప్రస్తుతం పది రోజుల పాటు వేలం పాట ను వాయిదా వేసామని ప్రకటించారు. వర్షాలు లేక పంటలు,సాగు చేయలేకపోయినందున్న రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి దేవాదాయ శాఖ ఈవో కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.,

# కెపిహెచ్బి కాలనీలో బి ఆర్ ఎస్ ప్రచారం

**కూకట్ పల్లి, మే 2 (మన సాక్షి ):**



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె పి. హెచ్. బి కాలనీ వసంత్ నగర్ పార్క్ లో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను చూసి ప్రజలు రాగడి లక్ష్మారెడ్డి ని బలపరచాలని అభ్యర్థించారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి పాటుపడ్డారని అలాగే నగర శివారు ప్రాంతాలను మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వం లోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నిందితులు అరెస్టు

## డిఎస్పి శివరామిరెడ్డి

**నల్లగొండ ,మే 02, మనసాక్షి:**



అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి తెలిపారు .గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన తెడ్ల సాయికుమార్ ,నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల పవన్, నార్కట్పల్లి మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన బోడ వినోద్ కుమార్ .నార్కట్పల్లి మండలం అక్కనపల్లి గ్రామానికి చెందిన షేక్ జావిద్. నార్కెట్పల్లి మండలం అక్కినపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల గణేష్. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం చెందిన కిరణ్. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం చెందిన ఆశీస్ లు గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వీరి వద్ద ఉన్న గంజాయిని పంచుకొని అవసరం ఉన్న వారికి అమ్మడం కోసం ప్లాన్ చేస్తున్నారన్న సమాచారం తెలుసుకొని నార్కట్పల్లి ఎస్సైలు అంతిరెడ్డి సురేష్ వారి సిబ్బందితో సహా వెళ్లి నార్కట్పల్లి శివారులో అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులను పట్టుకొని విచారించగా వీరు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం అందరూ తలా ఎనిమిది వేల రూపాయలు పోగుచేసుకొని మొత్తం 40 వేల రూపాయలతో సాయికుమార్ .పవన్ లు 10 రోజుల క్రితం శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వెళ్లి అక్కడ కిరణ్ ఆశీస్ ల వద్ద మూడు కేజీల గంజాయిని కొనుగోలు చేసుకుని వచ్చి నారని తెలిపారు. అట్టి గంజాయిని నార్కట్పల్లి మండలంలోని అక్కినపల్లి అమ్మనబోలు ఎల్లారెడ్డిగూడెం పిట్టంపల్లి పామనగుండ్ల గ్రామాల్లో కొంతమందికి అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు కొంతమందికి చిన్న చిన్న ప్యాకెట్లను తయారు చేసి అమ్మినట్లు తెలిపారు. అమ్మగా మిగిలిన గంజాయిని ఐదుగురు పంచుకుంటుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు .నేరస్తుల నుండి ఐదు గంజాయి ప్యాకెట్లు ఐదు సెల్ ఫోన్లు కుక్క పార్ట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ కేసును చేదించిన నార్కట్పల్లి సీఐ నాగరాజు ఎస్సైలు అంతిరెడ్డి సురేష్ సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

# తడ్కల్ లో హోరా హోరీగా కుస్తీ పోటీలు



**కంగ్టి , మే 02, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో గురువారం సాయంత్రం అట్టహాసంగా కుస్తీ పోటీలు జరిగాయి. రేణుక ఎల్లమ్మ జాతర అనాదిగా వస్తున్న సాంప్రదాయ ఆచారాల ప్రకారంగా గ్రామస్తుల సహకారంతో స్థానిక ఎల్లమ్మ గుడి సమీపంలోని ఆవరణలో కుస్తీ పోటీలను నిర్వహించారు. కర్ణాటకకు చెందిన మహిళలు కుస్తీ పోటీలో పాల్గొన్నారు.కర్ణాటక మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. చివరి కుస్తీ పోటీలో పాల్గొన్న వారికి బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాన్ రావు పాటిల్,శ్యామ్ రావు పాటిల్,గోపాల్ రావు పాటిల్, ఎంపీటీసీ పొగాకుల శ్రీకాంత్, ఎలిచల పెద్ద మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలప్ప,చిన్న మల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి , మేతిరి సాయ గౌడ్, మేతిరి మల్ల గౌడ్,మేతిరి సుదర్శన్ గౌడ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు కళలలో ప్రావీణ్యం సంపాదించాలి.

**డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని.**

నారాయణపేట టౌన్ మే 02 మనసాక్షి :-



ప్రతి విద్యార్థి చదువుతోపాటు సమాంతరంగా కళలలో ప్రావీణ్యాన్ని సంపాదించుకోవాలని డిఇఓ ఎండి అబ్దుల్ ఘని అన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో చక్కటి ప్రతిభ చాటి 10%ఱూ% సాధించిన బాలకేంద్రం చిన్నారులను గురువారం ఆయన అభినందించారు. అక్షర (సీతార్) ఉజ్వల్ (చిత్ర లేఖనం) ప్రసన్న (చిత్ర లేఖనం)లకు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. అనంతరం డి ఈ ఓ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలను చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక అంశాలు నేర్చుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన బాల కేంద్రానికి చిన్నారులు హాజరై వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. బాలకేంద్రంలో 41రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి 7గంటలవరకు గాత్రం నృత్యం సీతార్ తబల చిత్రలేఖనం కళాంశాలు నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ వెంకటయ్య, బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, సంగ నర్సింలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**నూగురు వెంకటపురం /మే 2/మనసాక్షి,**

వెంకటాపురం మండలం ఉప్పేడు వీరపురం గ్రామములో గురువారం రోజున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంనందు ఉప్పేడు వీరపురం పంచాయితీ తరుపున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కారిక్రమ%శీ%లో ఆశ వర్కర్ ల చేతులమీదుగా కూలీలకు మెడికల్ కిట్స్ అందజేశారు. ఉపాధి హామీ పథకం ఫిల్డ్ ఆఫీసర్ అయినా కంతి తిరుపతి కూలీలకు స్వేదా తీర్చుకోడానికి టెంట్ మరియు మంచినీటి సౌకర్యం ని కల్పించారు. ఫిల్డ్ ఆఫీసర్ తిరుపతి మాట్లాడుతూ ఈ యొక్క అన్ని వసతులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని మరియు ఈసారి కూలీ రేటు పెంపు కారణంగా ఈ ఒక్క పని చేసేందుకు కూలీలు ఆసక్తి చూపుతున్నారు. గతంలో కూలీ రేటు రూ.250 ఉండగా ఈసారి రూ.300 గా మారడం తో కూలీలు అధిక సంఖ్యలో హాజరువుతున్నారు అని అన్నారు. ఉపాధి పని చేసే కూలీలు ప్రభుత్వం మాకు ఈ యెక్క పనిని వరంల కల్పించారు అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కారిక్రమం లో ఉప్పేడు వీరపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి పాయం రాజు మరియు ఉపసర్పంచ్ గొర్ల రవి పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు

**కంగ్టి, మే 02, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ గ్రామ శివారులోని ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఇందులో భాగంగా గురువారం ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సభ్యులు నాగేష్ షేట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని పూజలు చేసి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కంగ్టి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మనీష్ పాటిల్, మనోహర్, తాటి వీరేశం, బాబు సాబ్, సమీర్, బాలప్ప, రుస్తుం మహబూబ్ ,మాణిక్ తదితరులు ఉన్నారు.

# ముమ్మరంగా బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం

**కొల్చారం మే 02 మన సాక్షి**



మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావుకు మద్దతుగా బుధవారం కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామంలో బిజెపి నాయకులు ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి భారతీయ జనతా పార్టీకి ఓటును వేసి గెలిపించాలనికోరారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం ఇన్చార్జి పుట్టి ప్రకాష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సారథంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని దేశం సురక్షితంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కు మెదక్ జిల్లాపై మంచి పట్టున్న నేత అని రఘునందన్ రావు గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి 400 సీట్లు రావడం ఖాయమని, కాబట్టి కేంద్ర ప్రభుత్వంలో మెదక్ జిల్లా వాసులు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, బూత్ ఉపాధ్యక్షుడు కుమ్మరి బిక్షపతి, శక్తి కేంద్రం ఇంచార్జ్ పుట్టి ప్రకాష్, కుమ్మరి సంతోష్, పుట్టి రాజు, కుమ్మరి శ్రీనివాస్, దేవదాసు, పుట్టి ప్రవీణ్, ఆంజనేయులు, శిస్తు లింగం ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యూత్ కాంగ్రెస్ యువ సమ్మేళనం

**రాజేంద్ర నగర్ మే 2, మనసాక్షి :**



పిలిస్తే పలికే నాయకుడు రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని జిల్లా యూత్ ప్రెసిడెంట్ రవికాంత్ గౌడ్, అసెంబ్లీ ఇన్చార్జ్ నాగేందర్ లు పేర్కొన్నారు. శుక్రవారం జరిగే యూత్ కాంగ్రెస్ యువ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కాటం శ్రీధర్ ఆధ్వర్యంలో రాజేంద్ర నగర్ మండల పరిధిలోని అత్తాపూర్ ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ ప్రాంగణాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో 14 సీట్లను కాంగ్రెస్ పార్టీకి గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని పేర్కొన్నారు. నేడు జరిగే కార్యక్రమానికి అఖిలభారత యువ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, అభ్యర్థి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరు కాబోతున్నారని తెలిపారు. కావున నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం



**శేరిలింగంపల్లి (మే 02)మన సాక్షి**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డిలతో కలిసి ఇంటింటికి నిర్వహించిన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,నల్లగండ్ల గ్రామ ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురం లో రెండు గేదెలు మృతి

**నేలకొండపల్లి, మే 2 మన సాక్షి:**



మండలం లోని మంగాపురం లో రెండు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన భూక్యా సైదులు అనే రైతుకు చెందిన గేదెలు గురువారం మృత్యువాత పడ్డాయి. రోజు మాదిరిగానే గురువారం గేదెలు మేతకు వెళ్లాయి. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి ఇంటి వద్ద ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. గేదెలు ఎలా మృతి చెందాయని విషయం పై రైతులు ఆందోళన చెందుతున్నారు. గేదెల ను నమ్ముకుని జీవిస్తున్న సైదులు కుటుంబం బోరున విలపించారు.

వ్యవసాయ బావిలో నాలుగు గేదెలు...

మండలం లోని చెరువుమాధారం గ్రామంలో ఓ రైతు కు చెందిన వ్యవసాయ బావి లో ప్రమాదవశాత్తు నాలుగు గేదెలు పడ్డాయి. మేతకు వెళ్లి బావిలో పడినట్లు రైతులు పేర్కొంటున్నారు. కాగా చీకటి పడటంతో 'బావిలో ఉన్న గేదెలు ఎవరివి అనే విషయంలో గుర్తు పట్టటం లేదు. ఉదయం నుంచి బావిలోనే ఉన్నటు తెలుసుంది.

## కాంగ్రెస్ గెలుపుకు ప్రత్యేక పూజలు.

**నాగిరెడ్డిపేట్, మే,02, మన సాక్షి:-**



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ కు భారీ మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, సుధాకర్, నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విటల్ విట్టల్ రెడ్డి, వదల్ పర్తి,మాజీ సర్పంచ్ రాంచందర్ రెడ్డి,మండల కో ఆప్షన్ షాయద్ పాషా,మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఇమామ్, నాయకులు,బోయిని విట్టల్,మురళి గౌడ్,బోయిని హనుమాన్లు, గులాం హుస్సేన్, శ్రీనివాస్ గౌడ్, మన్నె వెంకట్, సాయ గౌడ్, కొర్పోల్ శేఖర్,వడ్డే రాజు, నర్సింలు, రాజు, గోపాల్, మొన్నే మల్లేశం, రమేష్, భూమయ్య,తదితరులు పాల్గొన్నారు,

## కాసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి (మే 02)మన సాక్షి**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్, యూత్ కాలనీలలో పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసానిని అఖండ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

## విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్ మే 02 మనసాక్షి :-**



ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో మైనార్టీగురుకుల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థులను అభినందించారు. గురువారం తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి,ఇంటర్ చదివిన విద్యార్థులు పరీక్షలలో 100కు 100% ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు శాలువా తో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్,ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్,రీజనల్ కోఆర్డినేటర్ ఖాజా బహుద్దీన్, విజిలెన్స్ అధికారి జమీర్ ఖాన్, మహమూద్ ఆలం ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ ఫరీద్, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుల నియామకంపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలి

**మణుగూరు, ఏప్రిల్ 2, మనసాక్షి ,**

సింగరేణి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి డైరెక్టర్ పి పి జి వెంకటేశ్వర రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు

సెక్యూరిటీ గార్డుల నియామకంలో కాంట్రాక్టర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ కి అనుబంధంగా పనిచేస్తున్న హైదరాబాద్ కు చెందిన మురళి మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ పై నూతన గార్డుల నియామకంలో వస్తున్న అవినీతి ఆరోపణలపై మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త గురువారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి కి లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో స్పందించిన డైరెక్టర్ కాంట్రాక్టర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని సింగరేణి విజిలెన్స్ అధికారులను ఆదేశించారని మణుగూరు ఏరియా సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, మణుగూరు ఏరియా



ప్రైవేట్ సెక్యూరిటీలో ఖాళీ భర్తీ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చి సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత మరియు స్థానిక నిరుద్యోగులకు రకరకాల పరుగు పందాలు పెట్టి వారికి ఉపాధి ఆశ చూపి వారిని మోసం చేసి ఒక్కో పోస్టు లక్ష నుండి లక్ష యాభయి వేలు వరకు ఇతరులకు స్థానికేతరులకు బ్యాక్ డోర్ లో అమ్ముకుంటూ కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడుతున్నారన్నారు,ఒకరకంగా మణుగూరు ప్రైవేటు సెక్యూరిటీ లో ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అవినీతి మాఫియా పై సింగరేణి డైరెక్టర్లకు స్థానిక జి ఎం కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశానని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి కూడా ఇప్పటికే ఫిర్యాదు చేశానన్నారు, దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా పోస్టుల అమ్మకాల్లో ఎవరెవరి భాగస్వామ్యం ఉందో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, భవిష్యత్తులో సింగరేణి కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ ఉద్యోగాలు అమ్ముకోవాలంటే భయపడే విధంగా చర్యలు ఉండాలని ఆయన అధికారులను కోరారు, మణుగూరు ఏరియా ఇన్ ఛార్జ్ సింగరేణి డైరెక్టర్ పి పి వెంకటేశ్వర్ రెడ్డి మణుగూరు నుండి వచ్చానని చెప్పడంతో అని ఒత్తిడిలో కూడా ఎంతో ఆత్మీయంగా మాట్లాడారని సమస్యను ఎంతో ఓపికగా విన్నారని సానుకూలంగా స్పందించడం పట్ల వెంటనే చర్యలు ప్రారంభించడం పట్ల ఫిదా అయ్యానని బాబురావు డైరెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు, ఇంత జరుగుతున్న స్థానిక కార్మిక సంఘాల నాయకులు (ఎక్కువమంది) నోరు మెదపకపోవడం బాధగా ఉందన్నారు

# వంశీ చంద్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## బిజెపి సీనియర్ నేత నాగరావు నామాజీ.

**నారాయణపేట టౌన్, మే 02 మనసాక్షి :-**



బిజెపి రాజ్యాంగం మారుస్తుంది అని రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని సి ఎం రేవంత్ పదే పదే ప్రకటిస్తుండడం పట్ల బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు రాజ్యాంగాన్ని 162 సార్లు మార్చింది కాంగ్రెస్ పార్టీయే నని చరిత్ర తెలుకోకుండ మాట్లాడడం సి ఎం.అవివేకానికు నిదర్శనం అన్నారు.ఇందిరా గాంధీ రాత్రికి రాత్రి రాజ్యాంగాన్ని మార్చి దేశంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని తెలుసుకొని మాట్లాడాలన్నారు.చరిత్ర తెలియకుండా బిజెపిపై బురదజల్లడం మానుకోవాలన్నారు.సి ఎం కు పాకిస్తాన్ కు,బంగ్లాదేశ్ కు స్వాతంత్రం ఎప్పుడు వచ్చిన విషయం కూడా తెలియకుండా మాట్లాడుతున్నాడని అన్నారు.దేశానికి దిశ దశ చూపింది గుజరాతి లేనని అన్నారు.ఆనాడు గాంధీ కాంగ్రెస్ ను రద్దు చేయమని చెప్పారని,తెలంగాణకు విముక్తి కలిగించిన నేత సర్దార్ పటేల్ గుజరాతి లేనని అన్నారు.నాటి నుంచి నేటి వరకు ఇటలీ కాంగ్రెస్ పాలన నడుస్తున్నదన్నారు.ముస్లిం సంతుస్తికరణ కాంగ్రెస్ లోనే ఉందన్నారు.నిజంగా తెలంగాణ పై ప్రేమ ఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహిస్తామని ప్రచారంలోనే ప్రకటించాలని సిఎం రేవంత్ రెడ్డి కు డిమాండ్ చేశారు. తన పదవి పై తనకే నమ్మకం లేక మతి స్థిమితం కోల్పోయి బిజెపి,ఆర్ ఎస్ ఎస్ పై విమర్శలు చేస్తున్నాడని అన్నారు.ముందు ఆరు గ్యారెంటులు అంటూ అధికారంలోకి వచ్చి ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని అన్నారు.వాటిని అమలు చేసి బిజెపిపై విమర్శలు చేయాలన్నారు జుట కొరు సిఎం కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సి ఎం. రేవంత్ ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి ,పార్టీ నాయకులు బిజెపి అభ్యర్థి డికె.అరుణమ్మ పై జుగుప్సాకరంగా మాట్లాడుతూ మహిళా అన్న గౌరవం లేకుండా విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అభ్యర్థికి మహిళలే బుద్ధి చెబుతారని నాగు రావు నామాజీ హెచ్చరించారు.బిజెపి అభ్యర్థి డి.కే.అరుణను దొరసాని గర్విష్టి అని నిందించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.కింది స్థాయి నుంచి వచ్చానని చెప్పుకుంటున్న వంశీ చందర్ మహిళల గురించి మాట్లాడే తీరు ఇదేనా అని ప్రశ్నించారు.అరునమ్మ పార్టీలు మార్చి వచ్చిందని అంటున్న వంశీ చంద్ మి సిఎం రేవంత్ రెడ్డి ఎన్ని పార్టీలు మారలేదని,మాజీ ఎంపి.జితేందర్ రెడ్డి మారని పార్టీ అంటూ ఉందా అని ప్రశ్నించారు.గురువింద తన నలుపు ఎరగదన్నట్లు సి ఎం రేవంత్,అభ్యర్థి వంశీ చందర్ వ్యవహారం ఉందన్నారు.నోరు అదుపులో పెట్టుకోక పోతే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరుణమ్మ కోడలు నర్సిరెడ్డి మనవరాలు ఎమ్మెల్యే పర్నికమ్మ ముందే అవమానకరంగా మాట్లాడిన ఎమ్మెల్యే పర్ణికమ్మ లో చలనం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రాజీనామా చేసి వంశీ చందర్ కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి శ్యామ్ సుందర్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి సుజాత,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్,జిల్లా దళిత మోర్చ జిల్లా అద్యక్షుడు కృష్ణ,సోషియల్ మీడియ జిల్లా కన్వీనర్ కిరణ్ దగే, బిజె వై ఎం జిల్లా నాయకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## జోగిపేట లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం...

**అందోలు, మే 02, మనసాక్షి :**

జోగిపేట మున్సిపాలిటీ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజ లను కలిసి జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీలను ప్రజలకు వివరించారు.అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య

కౌన్సిలర్లు, సురేందర్‌గౌడ్, ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), డాకూరి శంకర్, రంగ సురేష్, చందర్‌నాయక్, దుర్గేష్, మాజీ కౌన్సిలర్లు శరత్‌బాబు, పిట్ల లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ డీజీ వెంకటేశం, కోఆప్షన్ సభ్యుడు అల్లెశ్రీకాంత్, చేనేత సంఘం మాజీ చైర్మన్ పడిగె సత్యం, నాయకులు ప్రవీణ్, డాకూరి శ్రీనివాస్, బంజ రవి, కే.రాజశేఖర్, చిట్యాల మధు, ఖాజా,సతీష్, పి.శ్రీనివాస్, పోచయ్య, నాగరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాదిగలకు వ్యతిరేక పార్టీకాంగ్రెస్.



**నారాయణపేట టౌన్, మే 02 మనసాక్షి :-**

తెలంగాణలో కాంగ్రెస్ మాదిగలకు వ్యతిరేకమని మాదిగల హక్కులు హరిస్తున్నదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు జిల్లా సమన్వయ కర్త ఈ.రాజు,ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త బాలరాజు అన్నారు.గురువారం నారాయణపేట ఎస్సీ వాడలోని కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలకు న్యాయం చేకూర్చే ఉషా మెహ్రా కమిటీ నివేదికను తొక్కి పెట్టిందని దాంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.గతంలో దొర పాలన సాగితే ఇప్పుడు రెడ్డి పాలన నడుస్తోందని అన్నారు.లోక సభ ఎన్నికల్లో మాదిగలకు సీట్లు కేటాయించకుండా ప్రాతినిధ్యం లేకుండా కుట్ర చేశారని అన్నారు.ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న బిజెపి రెండు లోకసభ సీట్లు కేటాయించిందని అన్నారు.లోకసభ ఎన్నికల్లో బిజెపికి మాదిగలు మద్దతు ఇవ్వాలని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడిషనల్ బ్యాలెట్ యూనిట్ ల సప్లమెంటరీ ర్యాండ మైజేషన్ పూర్తి.

**నారాయణపేట టౌన్, మే 02 మనసాక్షి :-**



అడిషనల్ బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరీ ర్యాండ మైజేషన్ ను పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజా వాణీ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు మయా%శీ%క్ మిత్తల్, అశోక్ కుమార్, అర్డిఓ మధుమోహన్ , సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో అడిషనల్ బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యా%శీ%డమైజేషన్ నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు 31 మంది కావడంతో 700 అడిషనల్ బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని, జిల్లాలోని నారాయణపేట, మక్తల్ నియోజక వర్గాలకు వాటిని కేటాయించినట్లు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గానికి 337 బ్యాలెట్ యూనిట్లు, అలాగే మక్తల్ నియోజకవర్గానికి 355 బ్యాలెట్ యూనిట్లను కేటాయించామన్నారు. వాటిని నారాయణ పేట , మక్తల్ లోని స్ట్రాంగ్ రూములలో భద్ర పరచామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతులను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కాగా సాయంత్రం కలెక్టర్ స్థానిక ఈవిఎం గోదాం ను సందర్శించి మొత్తం ప్రక్రియ పూర్తి అయిందా లేదా అని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సి సెక్షన్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**మహేశ్వరం, మే 02, (మన సాక్షి )**



మాజీ ఉప సర్పంచ్ కృష్ణ నాయక్ ని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి నచ్చక మహేశ్వరం మండల కేంద్రం గట్టుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కృష్ణ నాయక్ ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కలిసి పనిచేయాలని కోరారు.చేవెళ్లలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుస్తూనే చేవెళ్ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

ఈకార్యక్రమంలో మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ గట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శంకరయ్య,పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, సాజత్, విష్ణువర్ధన్ రెడ్డి శేఖర్,రవి నాయక్, దేవ్ల నాయక్ పాండు నాయక్ పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న కంకర క్రషర్..

## వెంటనే నిలిపివేయాలని తాసిల్దార్ కి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు..

**హత్నూర, మే 02,మన సాక్షి:**

మండల కేంద్రమైన హత్నూర గ్రామ శివారులో గత 16 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న గణపతి కంకర క్రషర్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హత్నూర గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీజేపీ బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు హత్నూర తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామస్తులు గురువారం మాట్లాడుతూ కంకర క్రషర్ వల్ల మల్లన్న దేవాలయం తో పాటు మల్లన్న కుంట పూర్తిగా ధ్వంసం అయ్యాయాని హత్నూర గ్రామానికి చెందిన రైతులతోపాటు బ్రహ్మణగూడా నాగులదేవ్ పల్లి గ్రామాల్లో ఇంటి గోడలు బీటలు (పగుళ్లు) ఏర్పడుతున్నాయని అన్నారు. దీంతోపాటు అంబేద్కర్ కళాశాల విద్యార్థులకు భారీ శబ్దాలతో తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు.



అలాగే ఇష్టానుసారంగా కంకర క్రషర్ యజమాన్యం పదుల సంఖ్యలో టిప్పర్లను రాత్రింబగలు నడిపిస్తున్నారని



గ్రామంలోని రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు మండిపడ్డారు. టిప్పర్ల సహాయంతో తరలిస్తున్న కంకర దారి పొడవునా పడడంతో వాహనదారులు సైతం తరచుగా ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురవుతున్నారని ఉన్నతాధికారులు చూసి చూడనట్టు వరహరిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న కంకర క్రషర్ యజమాన్యంపై తక్షణమే జిల్లా కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హత్నూర మరియు చుట్టుపక్కల గ్రామస్తులు కోరారు.ఇందులో భాగంగా. హత్నూర గ్రామానికి చెందిన నాయకులు తాజా మాజీ సర్పంచ్ విరస్వామి గౌడ్. మాజీ ఉపసర్పంచ్ సత్యవతి ఫేంటేష్. మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య. బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్. టైగర్ నరేందర్. దుర్గేశ్వర్ రెడ్డి . నందిగామ రామస్వామి. పొట్లగళ్ల ప్రవీణ్. గడ్డమీది ఆంజనేయులు.యాదగిరి సార్. నల్లోళ్ల పెంటయ్య పొట్లగళ్ల శంకర్. మధు. ప్రవీణ్ గౌడ్. నవీన్. శ్రీనివాస్. నసీర్. హత్నూర గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ మోడీనే ప్రధాని కావాలి

## - బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

**నల్లగొండ,మే 02,మన సాక్షి:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ నియోజకవర్గంలో నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గురువారం నల్గొండ కోర్టులో ముమ్మర ప్రచార చేశారు.ఈ సందర్భంగా నల్గొండ బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులనుద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని అయితే దేశం కోసం, ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని దీనివలన మన భావితరాలకు మన పిల్లల భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందన్నారు. దేశం బాగుండాలంటే నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావాలి అని 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇతర దేశాల నుండి ప్రతి వస్తువు దిగుమతి చేసుకునే వాళ్ళం నరేంద్ర మోడీ పాలనలో మెక్ ఇన్ ఇండియా లో భాగంగా ప్రతి వస్తువు మన భారతదేశంలోనే స్వదేశీ ఉత్పత్తులు తయారు చేసుకొని ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాము యువతకు అవకాశాలు కల్పించడం ప్రోత్సహించడం ఉద్యోగాలు కల్పించడం ద్వారా ఎంతో ముందు అడుగులో ఉన్నాము దేశ పరిరక్షణ కోసం 24 గంటలు పని చేస్తున్న నరేంద్ర మోడీని చూసి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను



గెలిపిస్తే నల్గొండ జిల్లా న్యాయవాదుల సమస్యల పరిష్కారాన్ని మోడీ దృష్టికి తీసుకుపోయి మీ యొక్క సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ ని అభివృద్ధి పదములో తీసుకెళ్తానని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గిరి . లింగయ్య గౌడ్ , నూకల నరసింహా రెడ్డి, మాలే వెంకట్ రెడ్డి, పివి శ్యామ్ సుందర్ రావు, గాలి శ్రీనివాస్, గుండాల నరేష్, చుక్కల నాగరాజు, హరికుమార్ సీనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు....

# భానుడి ప్రతాపానికి నిర్మానుష్యంగా మారిన మాడుగులపల్లి

**మాడుగులపల్లి: మే 02 మనసాక్షి:**



గత వారం రోజుల నుంచి నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంది ఈరోజు కూడా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో నిర్మానుష్యంగా మారిన మాడుగులపల్లి మండల కేంద్రం భానుడు ప్రతాపానికి వాహనదారులు 11గంటలు దాటితే రోడ్ల పైన తిరగటానికి వాహనదారులు భయపడుతున్నారు నిర్మానుషంగా మారడంతో గిరాకీ లేక షాప్ల వాళ్లు కూడా షాపులు మూసి కూలర్ల కింద స్వేద తీరుతున్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

## మన్నె క్రిశాంక్ ను తక్షణమే విడుదల చేయాలి

## బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్

**మిర్యాలగూడ టౌన్, మే 02, మన సాక్షి:**




బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మన్నెక్రిశాంక్ అరెస్ట్ అక్రమం అని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి యం.డి షోయబ్ ఆరోపించారు.గురువారం మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులతో బెదిరించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరం కాదని ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేత పై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేసిన మన్నె క్రిశాంక్ ను తక్షణమే విడుదల చేయాలి డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులను అడ్డుకొని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.వారి వెంట బిఆర్టియు యూనియన్ అద్యక్షులు అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ యువజన అద్యక్షులు యర్రమళ్ళ దినేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, ఈశ్వర చారీ, నాగు నాయక్, షైక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం సమీక్ష సమావేశం



**మిర్యాలగూడ టౌన్, మే 02, మన సాక్షి:**

నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు.గురువారం పట్టణంలోని స్థానిక రాజీవ్ భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి వార్డులలో ప్రచారాన్ని హెూరెత్తించాలన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డి, వార్డు ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి నివాళులర్పించిన జగదీష్ రెడ్డి

**సూర్యాపేట రూరల్,02 మే, మనసాక్షి**



ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి ఏడేళ్ల చిన్నారి బుధవారం మండల పరిధిలోని పిన్నాయి పాలెం గ్రామంలో మృతి చెందారు. మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం చిన్నారి మణికంఠ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారి తల్లిదండ్రులు పబ్బు సతీష్ రేణుకలను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు ఉన్నారు.

# పేదల బతుకులు మార్చిన జగన్‌ను ఆదరించండి

**తంబళ్లపల్లెను నెంబర్ వన్ గా చేశా మరో సారి గెలిపించండి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి**

**మదనపల్లి, మే 2,మన సాక్షి**



తంబళ్ల పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపామని మరోసారి గెలిపించాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఓటర్లను కోరారు. గురువారం ఆయన మండల కేంద్రం కురబల కోటలో జడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, జంగావారిపల్లె అరుణమ్మ, సర్పంచ్ సుక్కా సుజాత, ఎంపీటీసీ నరసమ్మ, టి. ఆదినారాయణ, ఉప సర్పంచ్ బి.రజనీ, యాసాన్, ముస్తక్. రహీం, స్టేషన్ బాబి, ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనూహ్య స్పందన లభించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కురబలకోట చింత పండు వ్యాపారానికి ప్రసిద్ధి అన్నారు. ఎక్కువ మంది చింతపండుపై ఆధారపడ్డారన్నారు. వీరి కోసం కొత్తగా చెన్నామర్రి వద్ద రూ.4 కోట్లతో చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ ను నెలకొల్పడం జరిగిందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి లభించగలదన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మవద్దన్నారు. టీడీపీ మేనిఫెస్టో జూటకమన్నారు. మోసగాళ్లంతా కూటమిగా ఏర్పడి వచ్చినా మొనగాడు జగన్ను ఏమీ చేయలేరన్నారు. పేదల బతుకులు మార్చిన సంక్షేమ సారధి సీఎం జగన్ ను మరో సారి ఆశీర్వదించాలన్నారు. నులక మనోహర్రెడ్డి, పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, ఆర్సీ ఈశ్వర్రెడ్డి, బషీర్, కే. వాసుదేవ రెడ్డి, శివశంకర్ రెడ్డి, జంగావారిపల్లె విశ్వనాథరెడ్డి, వీరంరెడ్డిగారి భార్గవ్ రెడ్డి, బి.రాజశేఖర్, టి. మమత, ఎం.పిరోజాన్, ఎం. అంజాద్ ఖాన్, రెడ్డికుమారి, జిల్లా నాయకులు ముత్ర దాము, ఎంపీటీసీ ఆనందరెడ్డి. ప్రశాంత్ రెడ్డి, ప్రణయ రెడ్డి, హసన్ వల్లి, పద్మ , తులసీ, ఈశ్వరమ్మ, ఇందు, అహ్మద్, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగుల పిలుపుతో వచ్చాను

## - నిరుద్యోగుల గొంతుకనవుతా

**సూర్యాపేట, 02 మే, మన సాక్షి:**



పది సంవత్సరాల జర్నలిస్టు జీవితం, లెక్చరర్ గా పదేళ్ళ ప్రస్థానం, తెలంగాణ భారతదేశ చరిత్రను లక్షలాది మందికి భోధించిన అనుభవం, ప్రభుత్వ టీవి చానల్ టీ శాట్, మన టీవిలో నిరుపేద విద్యార్థులకు బోదన చేసిన తాను అశోక్ లైన్ అకాడమి స్థాపించి ఆన్లైన్లో తక్కువ పీజుతో నిరుపేద విద్యార్థులకు శిక్షణ అందించడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 12' క్రిమినల్ కేసులు, చంచల్ గూడ జైలు జీవితం గడిపిన కాను విద్యార్థుల కోసం ఐదు రోజుల అమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందని దీన్ని గుర్తించిన నిరుద్యోగులు తమకు మద్దతుగా నిలబడాలని పిలుపునీవ్వడంతో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు ప్రముఖ విద్యావేత్త పాలకూరి అశోకుమార్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎంతో మందిరి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా నిరుద్యోగుల సమస్యల పరిస్కారం కో తిరుగులేని ఉద్యమం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్ఐ కానిస్టేబుల్ రిజర్వేషన్ ఉద్యమం చేపట్టి రెండున్నర లక్షల మందిని గ్రౌండ్ వరకు తీ 1 కొచ్చానన్నారు.ఆయన వెంట నిరుద్యోగ, విద్యార్థి యువకులు ఆకాష్, శంకర్,ప్రవీణ్, నవీన్ పట్నాయక్, భాను, విక్రమ్, ఆస్మా, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# షాజహాన్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం



**రామసముద్రం మే 02,మనసాక్షి:**

రామసముద్రం మండల కేంద్రం టిడిపి సర్పంచ్ జి.కవితమ్మ మండల కేంద్రంలో గురువారం విస్తృతంగా పర్యటించి మదనపల్లె నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి షాజహాన్ భాషను, రాజంపేట ఎం పి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహి స్తూ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు.మండలకేంద్రంలో ని గాజుల నగరం,ఆంజనేయ స్వామి కాలనీ,బి సి కాలనీ లో పర్యటించారు. ఇమే వెంట నాయకులు పెయింటర్ చాను,టి స్టాల్ కిట్టా, మొహమ్మద్,చిన్నా, హెూటల్ నారాయణ , పవన్, జరీనా,బాబా,ముస్తకిన్,హరి,శివ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు ఖాయం



**కొండ మల్లేపల్లి, మే 02, మన సాక్షి:**

నల్గొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామవత్ దశ్రు నాయక్ అన్నారు. గురువారం కొండ మల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పదివేల మెజారిటీతో గెలుస్తారు అని వారు అన్నారు. అదే విధంగా కొంత మంది కాంగ్రెస్ నాయకులు కొండ మల్లేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది అనడం అవాస్తవం అని, కొంత మంది స్వార్ధ నాయకులు వారు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ మారారు అని, నాయకులు పార్టీ మారిన తమకు ప్రతి గ్రామంలో నిజమైన కార్యకర్తలు అలాగే ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండెబోయిన లింగం యాదవ్, రామవత్ శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ నేనవత్ శంకర్ నాయక్, పెడిశెట్టి సత్య నారాయణ, తులసిరాం, ఇస్లావత్ గోవింద్ నాయక్, నరేందర్, వెంకటేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ లోకి చేరిక



**నల్లగొండ, మే 02 ,మనసాక్షి:**

కాంగ్రెస్ యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు మొదలయ్యాయి.నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని నల్గొండ, కనగల్ మండలాలకు చెందిన దాదాపు వందమంది ముఖ్య కార్యకర్తలు హైదరాబాద్లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన జడ్పీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదరాబాద్లోని తన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్లో చేరిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రారంభం కావడం శుభ పరిణామమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పాత, కొత్త నేతల సమన్వయంతో పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీ దిశగా పని చేయాలని సూచించారు.అడగ్గానే అపాయింట్మెంట్ ఇచ్చి తమ వర్గీయులను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గుత్తా అమిత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గదర్శకత్వంలో తామంతా పని చేస్తామని గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి తోపాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు హన్నుబాయి. నాంపల్లి శ్రీనివాస్ .తదితరులు ఉన్నారు.

# అధిక ఎండాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ సుధాకర్ నాయక్

**మఠంపల్లి మే 02,మన సాక్షి:**



మఠంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ స్టాఫ్ తో అత్యవసర సమావేశం నిర్వహించారు. డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా డి ఎం హెచ్ ఓ ఆదేశానుసారం మఠంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండటం, ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఎక్కువగా ఉండటం వలన వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం మరియు ఆశ కార్యకర్తల వద్ద తగినన్ని ఓ ఆర్ ఎస్ ద్రావణం పాకెట్స్ ఉంచి చికిత్స చేయడం గురించి చర్చించడం జరిగిందని, ఎవరైనా వడ దెబ్బ కి గురి ఐతే చేయాల్సిన ప్రథమ చికిత్స గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అత్యవసరం ఐతే 108 కీ కాల్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి రిఫర్ చేయాలని సూచించడం జరిగింది. రాబోయే లోక్ సభ ఎలక్షన్స్ లో ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైనవి చర్చించడం జరిగిందని వైద్యాధికారి సుధాకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రవి కుమార్, హెచ్ వి నాగేంద్రమ్మ, పార్మసిస్ట్ లక్ష్మణ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 8 సెంటర్ ల ఎఎన్ఎమ్ లు, సెకండ్ ఎఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలన

## కేంద్ర ఎన్నికల పరిశీలకులు ,మనోజ్ కుమార్ ,మాణిక్రావ్,

**నల్లగొండ,మే 02,మన సాక్షి:**



నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న లోక సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని గురువారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, కళ్యాణ్ కుమార్ దాస్, ఆమోగ్ జీవన్ గాంకర్లు జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తిలతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు కై ఏర్పాటు చేసిన బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు హాళ్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి ఓట్ల లెక్కింపుకు వినియోగించనున్న టేబుల్లు, పోలింగ్ కేంద్రాలు, సిసి టీవీల ఏర్పాటు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు వీరి వెంట పోలీసు అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రశ్రీనివాసులు , ట్రాన్స్ కో ఎస్ ఈ చంద్రమోహన్,పి ఆర్ ఈ ఈ భూమయ్య,డి ఈ నాగయ్య, కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు జారీ చేసిన వారు సహాయ సంచాలకులు సమాచార శాఖఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**- జిల్లా సాదారణ పరిశీలకులు**

**నల్లగొండ ,మే 02,మనసాక్షి:**



ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పిఓ,పిఓలకు ఇస్తున్న రెండో విడత శిక్షణ తరగతులను ఆకస్మికంగా తనిఖీ చేసి వారితో ముఖాముఖి మాట్లాడారు. టెండర్ ఓటు, చాలెంజ్ ఓట్లు, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారు ,పోలింగ్ రోజున ఈవీఎం ప్రారంభించే సమయము, మే 13 న నిర్వహిస్తున్న పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం పెంచిన విషయం,తదితర అన్ని వివరాలను అడుగగా, శిక్షణకు హాజరైన పిఓ,ఏపిఓలు సమాధానాలను ఇచ్చారు పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ నిర్వహించాలని ఆయన సూచించారు .జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, ట్రైనింగ్ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# దేవరకొండలో రికార్డు స్థాయిలో ఎండలు నమోదు..!

**దేవరకొండ ,మే 02 మనసాక్షి:**

నల్లగొండ జిల్లా దేవరకొండ లో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 48.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా దేవరకొండ లో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో జిల్లాలలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఎండలో పనిచేయడం,




ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం
12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్డ్రింక్స్ దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం,
విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా దేవరకొండ – 48.0 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఎన్నికల ప్రచారంలో బిజీగా నిసార్ అహ్మద్

**రామసముద్రం.మే 02,మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయతీ నందు ఆర్ కమతంపల్లి లో సర్పంచ్ ఆదినారాయణ కుమార్తె అనూష జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎంతో బిజీబిజీగా ఉన్న ఉన్న కూడా సర్పంచ్ ఆదినారాయణ పిలుపుమేరకు సమయం లేకున్నా కూడా సమయం కల్పించుకొని బర్తడే వేడుకలకు హాజరయ్యారు. నీసార్ అహ్మద్ రాగానే మండల వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆదినారాయణ కుటుంబ సభ్యులు హారతుల పట్టి స్వాగతం పలికారు.చిన్నారి అనూష తల్లి విజయలక్ష్మి తాత మునెప్ప,వెంకటలక్ష్మి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థితో నిసార్ అహ్మద్ తో కలిసి మండల నాయకులు మరియు బంధువులతో కలిసి భారీ కేక ని కట్ చేసి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,జేసీ యస్ కన్వీనర్ ప్రకాష్,బిసి నాయకులు గెవన్న,ఎంపిటీసీ రెడ్డెప్ప,దర్శన్ గౌడు,సి హెచ్ రమేష్,జీకే చంద్ర, హైదర్ సాబ్,నిమ్మనపల్లి సర్పంచ్ మధు నరసింహులు విజయ్, తిప్పరాజు, అబ్బారాజు, షాంషీర్, జింకల శీన, నారాయణస్వామి, ఇమ్రాన్, శివ, నాగప్ప,సిపి రమణ, చెంగప్ప,వెంకటేష్, గంగప్ప నాయకులు, బంధువులు తదితరులు పాల్గొని పాపను ఆశీర్వదించారు.

## ఉరుములతో కూడిన ఓ మోస్తారు వర్షం

**రామసముద్రం,మే 02,మనసాక్షి:**



రామసముద్రం మండలంలో ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. రైతులు ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వర్షం ఎట్టకేలకు రానే వచ్చింది. దాదాపు నాలుగు ఐదు నెలల తర్వాత రోజు రోజుకి ఉష్ణోగ్రతలు ఎండలో పెరిగిపోతుండటంతో గురువారం పడిన వర్షంతో ప్రజలు కాస్త సమయం కలిగింది.

# కాంగ్రెస్ ను గెలిపిద్దాం



- తెలంగాణ జన సమితి

**కొండ మల్లేపల్లి, మే 02, మన సాక్షి:**

గురువారం కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలో ఇండియా కూటమిని బలపరుద్దాం? కాంగ్రెస్ ను గెలిపిద్దాం అనే కరపత్రమును తెలంగాణ జన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కర్ణకంటి కిరణ్ విడుదల చేసారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ బిజెపి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోడీ, 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన పిల్లల పుస్తకాల 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం, పప్పు ధాన్యాలపై, జీఎస్టీ పన్ను వసూలు చేసి ప్రజలను దివాలా తీసిన మోడీ ఆర్థిక నిర్వహణ వైఫల్యం చెందారని, తాము అధికారులకు వస్తే అవినీతి అంతముందించి విదేశాల్లో ఉన్న అక్రమ దానాన్ని దేశానికి తెచ్చి ప్రతి పౌరుని ఖాతాలో 15 లక్షల రూపాయలు చొప్పున జమచేసి ఆర్థికంగా పరిపుష్టత చేకూరుస్తానని గొప్పగా చెప్పారు కానీ పైసా కూడా జమ కాలేదు అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని బిజెపి అమలు చేయలేదని, కృష్ణ జలాలలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటాను దక్కకుండా చేస్తూ తెలంగాణ రైతులకు తీవ్రమైన నష్టం కలాగజేశారన్నారు. మరోవైపు తెలంగాణ చరిత్రను వక్రీకరించి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ లబ్ధి పొందాలని కేసీఆర్ చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో జంగిటి సత్యనారాయణ, సిద్దు , వెంకటయ్య, హేము నాయక్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో మొదటి రోజు మూడు నామినేషన్ దాఖలు

**నల్లగొండ, మే 02,మనసాక్షి:**



వరంగల్ –ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఉప ఎన్నికలలో భాగంగా మొదటి రోజైన గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా ,ప్రజావాణి పార్టీ తరఫున పాటి శ్రీకాంత్ రెడ్డి ఒక సెట్, తెలంగాణ సకల జనుల పార్టీ నుండి నందిపాటి జానయ్య ఒక్కో సెట్ నామినేషన్లను దాఖలు చేశారు .ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఉదయం నోటిఫికేషన్ జారీ చేశారు . అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది . గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికలలో మొదటి రోజు మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో జోరుగా నిసార్ అహ్మద్ సతీమణి,కుమారుడు

**రామసముద్రం మే 02,మన సాక్షి:**



చెంబకూరు పంచాయతీ కేంద్రంలో గురువారం మదనపల్లి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ సతీమణి, కుమారుడు మరియు జడ్పిటిసి రామచంద్రారెడ్డి ,పార్టీనాయకులు ,కార్యకర్తలు ఎన్నికల ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చెంబకూరు కేంద్రంలోని బస్టాండ్, రాజుల వీధి మసీదు వీధి బ్రాహ్మణ వీధి తేరువీధి, కోటవీధి, హైస్కూల్ వీధులలో ప్రతి గడపగడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని,ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చారని అన్నారు. మరియు అనేక అభివృద్ధి పనులు చేశారని అలాగే కొత్తగా వచ్చిన మేనిఫెస్టో గురించి వివరించి,మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించాలని అన్నారు. మరియు చెంబకూరు పంచాయతీలోని రోడ్లు, కాలువలు మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ప్రభుత్వ ఉద్యోగి మరియు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. కావున ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ కు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఒక ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు షంషీర్ అలీ, సదుం రవి, ఎంపీటీసీ కృష్ణప్ప, హైదర్ వలీ, దండువారిపల్లి శ్రీనివాసులు, చంద్రశేఖర్ ఆజాద్, ఆర్బికే క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, దిగవపల్లి రాజన్న,చంద్రశేఖర్, విజయ్ రాజు, వెంకటరమణ, ఈశ్వర్ రెడ్డి,అబ్బురాజు, రామకృష్ణ,తపాలా మస్తాన్, అంజప్ప, రాజగోపాల్, డాన్ నాగరాజ, శివకుమార్, గురు, వాసు, శ్రీనివాసులు లక్ష్మీపతి,టైలర్ నూరుల్లా,హరి, ఆబిద్, కాలేషా, ఉస్మాన్,తదితరులు పాల్గొన్నారు.

## కిచ్చారెడ్డి 14వ వర్ధంతి నివాళులు అర్పించిన నాయకులు



**మఠంపల్లి మే 02 మన సాక్షి:**

మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్,మాజీ సింగల్ విండో చైర్మన్ గాయం కిచ్చారెడ్డి 14వ వర్ధంతి ని పెదవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నాయకులు నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయన అభిమానులు కిచ్చారెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ పెదవీడు సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామ ప్రజల మనస్సుల్లో చిరస్థాయి గా నిలిచిపోయారని తెలిపారు . స్ఫూర్తిదాయక రాజకీయాలతో భవిష్యత్తు తరాలకు నిజాయితితో కూడిన రాజకీయం చేయడమేలాగో నేర్పారన్నారు.ఈ కార్యక్రమంలో పెదవీడు గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ కరీం, సింగిల్ విండో డైరెక్టర్ పష్యా రామ నరసమ్మ, మాజీ సర్పంచ్ చిలక సీతమ్మ గురవయ్య,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాయం ఆదిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బూర సోములు గౌడ్, మఠంపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తెల్లబాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి ఆది రెడ్డి సాముల వెంకటేశ్వర్ రెడ్డి, అమరవరపు వెంకటి,బుర్రి సుబ్బయ్య నాయుడు, మల్ రెడ్డి కోటిరెడ్డి నాగరాజు, షేక్ సైదా హుస్సేన్, ఎస్ యు ఐ అధ్యక్షులు చిలక లోకేష్, మొగిలి మట్టయ్య, చవ్వ సైదులు, శ్రీను సుధాకర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.